నకిలీ ఆర్ఎంపీ ఆసుపత్రిలో తనిఖీ

నకిలీ ఆర్.ఎం.పి ఆసుపత్రి నీ, మెడికల్ దుకాణాన్ని సీజ్ చేసిన జిల్లా వైద్య అధికారి శోభారాణి

బుట్టాయిగూడెం మే 8 (ఆంధ్రప్రభ) : బుట్టాయిగూడెం మండల కేంద్రంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఓ ఆసుపత్రి, ప్రయోగశాలపై జిల్లా వైద్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సీజ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే ఇటువంటి అక్రమ వైద్య కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు పలు ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. తనిఖీల సమయంలో సంబంధిత ఆసుపత్రి, ప్రయోగశాలకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు, నమోదు పత్రాలు, ఇతర వైద్య రికార్డులు సక్రమంగా లేవని అధికారులు గుర్తించారు. దీంతో నిబంధనలను ఉల్లంఘిస్తూ వైద్య సేవలు అందిస్తున్న కేంద్రాలపై చర్యలు తీసుకుంటూ వాటిని సీజ్ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అక్రమ ఆర్.ఎం.పీ వైద్యకేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఆర్ఎంపీలు ఆసుపత్రులు, ప్రయోగశాలలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ప్రజలు వైద్య సేవలు పొందే ముందు సంబంధిత ఆసుపత్రులు, పరీక్షా కేంద్రాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా తెలుసుకోవాలని, అనుమానాస్పద కేంద్రాలపై వెంటనే అధికారులకు సమాచారం అందించాలని వైద్యశాఖ అధికారులు సూచించారు.

బెంబేలెత్తుతున్న రైతాన్న.. ఆరబోసిన ధాన్యం తడవకుండా పాట్లు

ఒక్కసారిగా మారిన వాతావరణం ఈదురుగాలులతో కూడిన వర్షం

టీ నర్సాపురం, మే 8 (ఆంధ్రప్రభ) : టీ నర్సాపురం మండలం లో వాతావరణం ఒక్కసారిగా మలుపు తిరిగింది. శుక్రవారం ఉదయం నుండి భానుడు తన ప్రతాపాన్ని చూపించడంతో జనం ఉక్కపోతతో అల్లాడిపోయారు. అయితే, సాయంత్రం అయ్యేసరికి ఆకాశం అనూహ్యంగా నల్లటి మేఘాలతో కమ్ముకుంది. చూస్తుండగానే బలమైన ఈదురుగాలులు మొదలై, వర్షం పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వాతావరణంలో వచ్చిన ఈ మార్పు సాధారణ ప్రజలకు ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, రైతులను మాత్రం తీవ్ర ఆందోళనలోకి నెట్టింది.పోలవరం మండలంలోని రైతులు తమ వరి ధాన్యాన్ని కళ్లాల్లోనూ, రోడ్ల పక్కన ఆరబోశారు. గాలి తీవ్రతకు పట్టాలు ఎగిరిపోవడం వల్లన తడిసిన ధాన్యానికి మొలకలు వచ్చే అవకాశం ఉండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

ఆగని ఆక్రమణలు.. పట్టించుకోని అధికారులు..

కాళ్ళ,మే 8 (ఆంధ్రప్రభ) : పంట, మురుగు కాలువగట్లు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ స్పీకర్ రఘురా మకృష్ణంరాజు హెచ్చరికలు జారీ చేస్తు న్న కొన్నిచోట్ల ఇంకా ఆక్రమణల పర్వం కొనసాగుతూనే ఉందని టిడిపి నాయకుడు గోకరాజు నాగరాజు ఆరోపించారు. జువ్వలపాలెం పరిధిలో వెంకయ్య వయ్యేరు పంటకా లువ గట్టును గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆక్రమణకు పాల్పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని శుక్రవారం విలేకరులకు తెలిపారు. వందలాది మంది రైతులకు దారి మార్గంగా ఉన్న గట్టును ఆక్రమిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. సదరు వ్యక్తి గతంలో ఇదే గట్టును ఆక్రమించుకుని సాగు చేస్తున్న చేపల చెరువును అధికారులు ధ్వంసం చేశారన్నారు. అయితే గత రెండు రోజుల క్రితం మళ్లీ ఆ ప్రాంతంలో గడ్డివాము ఏర్పాటు చేసి ఈ భూమి తనదేనని, ఇదేమని ప్రశ్నించిన రైతులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నా డని ఆరోపించారు. ఇరిగేషన్ భూములను కాపాడాల్సిన అధికారు లకు దీనిపై ఫిర్యాదు చేస్తే కనీసం పట్టించుకోవటం లేదని వాపోయారు.ఇరిగేషన్ ఏఈ ఫణిశంకర్ ను వివరణ కోరగా ఆక్రమణ విషయం తన దృష్టికి వచ్చిందని, సదరు వ్యక్తిపై శాఖపర్యమైన చర్యలు తీసుకుని, స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

తండ్రి చేతులో కుమారుడి హతం

మద్యం మత్తులో ఘటన

అత్తిలి, మే 8 (ఆంధ్రప్రభ): తండ్రి చేతిలో కొడుకు హతమైన ఘటన శుక్రవారం అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొయ్యన శామ్యూల్‌రాజు (19)పై తండ్రి గణేష్ కత్తెరతో దాడి చేసి విచక్షణారహితంగా పొడవడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుణ్ని చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోపు మృతి చెందాడు. గణేష్ మద్యం మత్తులో ఉండటంతోనే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. తండ్రి గణేష్ ట్రాక్టర్ మెకానిక్‌గా పని చేస్తుండగా కుమారుడు శామ్యూల్ రాజు అత్తిలిలో ఐటిఐ చదువుతున్నాడు. మృతుడి తల్లి శేషవేణి గృహిణి కాగా చెల్లి జాహ్నవి అమలాపురంలో బీఫార్మశీ చదువుతోంది. నిందితుడు గణేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'పది' విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

ముసునూరు మే 8 (ఆంధ్రప్రభ) ఏడాది పదవ తరగతి పరీక్షఫలితాల్లో అత్యంత ప్రతిపాదనపరిచిన చెక్కపల్లి చైతన్య పాఠశాల విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఏలూరులో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులకు ప్రతిభ ప్రశంసా పత్రాలను అందించినట్లుగా ప్రిన్సిపాల్ మరిదు నాగరాజు శుక్రవారం తెలిపారు.

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

పాలకొల్లు, మే 8 (ఆంధ్రప్రభ) : స్థానిక హ్యాట్రిక్ ఎమ్మెల్యే రాష్ట్ర జలవనరుల అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్. నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం గం.3.00ల నుండి రూ. 8.25 కోట్లతో చేపట్టు 14 పనులకు భూమిపూజలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి రామానాయు డు, కూటమి నాయకులు అధికారులు పాల్గొంటారని పాలకొల్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మధ్యాహ్నం గం.3.లకు పూలపల్లి గ్రామంలో పూలపల్లి - ఆగర్తిపాలెం ఆర్ అండ్ బి రహదారి అభి వృద్ధి పనులకు శంఖుస్థాపన (రూ.3.70. కోట్లు), ఆగ ర్రు గ్రామంలో కాలువ గట్టుపై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు (రూ.37.70లక్షలు), ఎస్.సి. కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు (రూ.30 లక్షలు) ఆగర్రు కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు (రూ.25లక్షలు), గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు (రూ.9.05లక్షలు), జున్నూరు కాలువ సి.సి. వాల్ నిర్మాణ పనులకు (రూ .37.60లక్షలు), జున్నూరు కాలువగ ట్టు పై గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు (రూ. 21.00లక్షలు) భూమి పూజలు నిర్వహిస్తారు. సగంచె రువు గ్రామంలో గోరింటాడ చిన్న కాలువ గట్టుపై గ్రావె ల్ రోడ్ నిర్మాణ పనులకు (రూ.8.01లక్షలు) గోరింటాడ గ్రామంలో గ్రావెల్ రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన (రూ.32.40లక్షలు), అనంతరం సమావేశము ఉంటు ందని మంత్రి కార్యాలయం నిర్వాహకులు వెల్లడించారు .

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
ROSARB, డి.నెం.54-15-5, ఫ్లాట్ నెం.301 & 302, 4వ అంతస్తు, ధామ్ కాంప్లెక్స్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, యన్.టి.ఆర్. యూనివర్శిటీ ఎదురుగా, విజయవాడ - 520008

స్థిరాస్తుల విక్రయము కొరకు అమ్మకం ప్రకటన

అనుబంధం- IV-A [నిబంధన 8 (6) & 9 (1)కి చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నిబంధనల క్రింద చర / స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన చర / స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) వారిచే స్వాధీనము చేసుకొనబడిన దిగువ పేర్కొన్న ఖాతాల యొక్క బకాయి సొమ్ము రాబట్టుకొనే నిమిత్తం సదరు స్థిరాస్తులను **"అక్కడ ఏమి ఉన్నదో అదే"** మరియు **"ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత/లు,హామీదారు/లు,తనఖాదారు/లు: 1) శ్రీమతి కొర్రపాటి హరిప్రియ, భర్త: సుబ్రమణ్యం, ఫ్లాట్ నెం.101, బి బ్లాక్, శకుంతల కన్‌స్ట్రక్షన్స్, జువ్వలపాలెం గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. పిన్ - 534215.
2) శ్రీ కొర్రపాటి సుబ్రమణ్యం, తండ్రి: లక్ష్మీ నారాయణ, ఫ్లాట్ నెం:101, బి బ్లాక్, శకుంతల కన్‌స్ట్రక్షన్స్, జువ్వలపాలెం గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. పిన్ - 534215.

ఆస్తి వివరములు: పశ్చిమ గోదావరి జిల్లా, కాళ్ల మండలం, ఆకివీడు ఎస్.ఆర్.ఓ పరిధిలో, ఏలూరుపాడు, జువ్వలపాలెం గ్రామం మరియు పంచాయతీలో గల ఆర్.ఎస్ నెం.491/1 & 488/1లో మొత్తం 1602.43 చదరపు గజాలు లేదా 1339.81 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల మెస్సర్స్ శకుంతల కన్‌స్ట్రక్షన్స్ వారిచే నిర్మించబడిన (Stilt + క్రింది అంతస్తు + 4 పై అంతస్తులు) రెసిడెన్షియల్ బహుళ అంతస్తుల నివాస అపార్ట్‌మెంట్ నందు అవిభాజ్యపు భూమి వాటా విస్తీర్ణం 32.25 చదరపు గజాలు లేదా 26.96 చదరపు మీటర్లతో, బి బ్లాక్ లో క్రింది అంతస్తు నందు 2BHK నివాస ఫ్లాట్ నెం.101 యొక్క బిల్ట్-అప్ ఏరియా మొత్తం భాగం, దీని కామన్ ఏరియాతో సహా 1250 చదరపు అడుగులు, సెల్లార్‌లో కార్ పార్కింగ్ స్థలంతో పాటు ఉన్న ఆస్తి శ్రీమతి కొర్రపాటి హరిప్రియ గారి పేరున కలదు.

మొత్తం భూమి హద్దులు: తూర్పు: కొంత భాగం కొమ్మూరి చిట్టి బాబు ఆస్తి మరియు కొంత భాగం గోకరాజు వెంకట నరసింహరాజు ఆస్తి, **దక్షిణం:** ఆర్ & బి రోడ్డు, **పడమర:** గోకరాజు నరసింహరాజు, ఇ.లక్ష్మీపతి రాజు, ఇ.సత్యనారాయణ రాజు మరియు ఇ.రంగ రాజుల ఆస్తి. **ఉత్తరం:** ఉమ్మడి దారి. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** మెట్లదారి & 6'-6" వెడల్పు గల కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** డక్ట్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై.

ఎన్‌కంబరెన్స్‌లు : లేవు

మొత్తం బకాయి: తేది.30.04.2026 నాటికి రూ.32,92,268-31 (ముప్పై రెండు లక్షల తొంభై రెండు వేల రెండు వందల అరవై ఎనిమిది రూపాయల ముప్పై ఒకటి పైసలు మాత్రమే), మరియు 01.05.2026 నుండి దానిపై అదనపు వడ్డీ, కాస్ట్, చార్జీలు మరియు వసూలు అయ్యే వరకు అయ్యే ఖర్చులు

ఈ-వేలం తేది మరియు సమయం: 04-06-2026 మ॥ గం.02-00 ల నుండి సా॥ గం.06-00 ల వరకు (అమ్మకం పూర్తయ్యే వరకు ఒక్కొక్కరికి 10 నిమిషాల సమయం పొడిగింపుతో)

రిజర్వు ధర: రూ.26,73,000/- ధరావతు: రూ.2,67,300/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.10,000/-

స్వాధీనం యొక్క స్థితి: భౌతికంగా

ఆస్తుల తనిఖీ తేదీ మరియు సమయం: 30-05-2026, మధ్యాహ్నం: 12.00 గం. నుండి 02.00 గం. వరకు

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https: //www.bankofbaroda.in/e-auction.htm & ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com వెబ్‌సైట్ లింక్‌ని చూడండి/ సందర్శించండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని సంప్రదించవలసిన నెం.లు : **0866 2428152 & 9666380310**

తేది: 07-05-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

తణుకు పురపాలక సంఘ కార్యాలయము

ఆర్.ఓ.సి.నెం.47/2024-ఎ1 తేది.08-05-2026

బహిరంగ వేలం నోటీసు

2026-2027వ సంవత్సరములో రోడ్డు మార్జిన్లు రోజు వారి మార్కెట్టు, ఆదివారం మార్కెట్టు లలో ఆశీలు వసూలు చేసుకొను హక్కు టెండర్ కం బహిరంగ వేలం నోటీసు-(8వ పిలుపు)

తణుకు పురపాలక సంఘం ఏరియాలోని రోడ్డు మార్జిన్లు రోజు వారి మార్కెట్టు, ఆదివారం మార్కెట్టు మరియు కొత్తగా ఏలినమైన పైడిపర్రు, వెంకట్రాయపురం, వీరభద్రపురం తో కలిపి 2026-27 సంవత్సరమునకు అనగా **ది.14-05-2026** నుండి **ది.31-03-2027** ఆశీలు ఫీజులు వసూలు చేసుకొనే హక్కు **గజిట్ నెం.26 ది.15-03-2024** లోని షరతులు ప్రకారం **తేది.13-05-2026,** బుధవారం, ఉదయం **11.30 గం॥**లకు తణుకు పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీ కమిషనరు గారిచే గాని లేక వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే గాని టెండర్ కం బహిరంగ వేలం-(8వ పిలుపు) నిర్వహించబడును. ఏ కారణము చెప్పకనే పాటను ఆమోదించుట గాని లేక వాయిదా వేయుటకు గాని, లేక తిరస్కరించుటకు గాని, ఈ దిగువ సంతకముదారునికి పూర్తి అధికారము కలదు. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా సాల్వెన్సీ, డిపాజిట్టు మరియు స్టాంపు డ్యూటీ మొత్తము వేలమునకు ముందు అనగా (13-05-2026) ఉదయం 10.00 గం॥ల లోపు పురపాలక సంఘమునకు డిపాజిట్టు చేయవలెను. పాటలో పాల్గొను వారికి ఎటువంటి బకాయిలు ఉండరాదు. మిగిలిన విషయములు, పాట షరతులు పురపాలక సంఘములో ఆఫీసు పని దినములలో ఎ1 గుమస్తాను అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పాట వివరములు	పాట సమయములో చేయవలసిన ధరావత్తు	పాట సమయములో చెల్లించవలసిన స్టాంపు డ్యూటీ డిపాజిట్టు	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ మొత్తము
1	రోడ్డు మార్జిన్లు రోజు వారి మార్కెట్టు, ఆదివారపు సంత మరియు మార్కెట్టు నందు 2026-27 సంవత్సరమునకు (ది.14-05-2026 నుండి ది.31-03-2027 వరకు) కాలమునకు ఆశీలు వసూలు చేసుకొనే హక్కు	రూ.5,00,000/-	రూ.1,50,000/-	రూ.5,00,000/-

కేంద్ర ప్రభుత్వ జి.ఎస్.టి. నోటిఫికేషన్ నెం.12/2015 ది.28-05-2017 ప్రకారము మార్కెట్టు పాట విలువపై 18% జి.ఎస్.టి. పాటదారుడే చెల్లించవలెను.

బెండరు షెడ్యూలు ఖరీదు : రూ.200/-
బెండరు షెడ్యూలు జారీ చేయు తేది : 11/05/2026 ఉదయం 10.00 గం॥ల నుండి 11/05/2026 మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు
బెండరు దాఖలు చేయు తేది : 11/05/2026 మధ్యాహ్నం 3.00 గం॥ల నుండి 13/05/2026 ఉదయం 11.00 గం॥ల వరకు.

బెండరు కం బహిరంగ వేలంలో పాల్గొను వారు బెండరు రేటు దాఖలు చేయవలెను. బెండరు షెడ్యూలు తో పాటు డిపాజిట్టు (డి.డి. ద్వారా) మరియు సాల్వెన్సీ దాఖలు చేయవలెను.

13-05-2026వ తేదీన ఉదయం **11.30 గం॥**లకు బహిరంగ వేలం అనంతరము బెండరుదారులు మరియు పాటదారుల సమక్షములో సీల్డ్ బెండర్లు తెరువబడును. బహిరంగ వేలము లేక బెండర్లలో దాఖలైన హెచ్చు పాటదారుల ఆశీలు విలువలు ఖరారు చేయు విషయములో కౌన్సిలు వారి నిర్ణయము కొరకు ఉంచబడును.

ఏ కారణము చూపకనే బెండరు కం బహిరంగ వేలమును వాయిదా వేయుట లేక రద్దు పరచు హక్కు కమిషనరు లేక కౌన్సిలు వారు పూర్తి అధికారం కలిగియున్నారు.

ఇతర విషయములు వివరములు కార్యాలయ పని వేళలలో రెవిన్యూ విభాగములో తెలుసుకొనగలరు.

సం/- కమిషనర్ తణుకు పురపాలక సంఘం